క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ పంపిణీ



తాడూరు: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్‌తో పాటు 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లను పంపిణీ చేశారు. అధికారులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు టెంకాయల వేలం

వెల్దండ: మండలంలోని గుండాల అంబారామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 21న టెంకాయలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ ప్రసాద్ పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే అభ్యర్థులు టెంకాయలకు రూ.20వేలు, లడ్డు, పులిహోరకు రూ.10వేలు, టెంకాయల చిప్పలకు రూ.10 వేల చొప్పున డిపాజిట్ చేయాలని ఆయన సూచించారు. కావున ఆసక్తిగల వారు నిబంధనలను పాటించాలని కోరారు.

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్



చారకొండ: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తహసీల్దార్ ప్రమీల తెలిపారు. ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

లింగాల: మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నాలుగు రోజులుగా నిర్వహించిన టెన్నిస్ బాల్ మండల స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి రామాలయం కుంట జట్టు రూ.20,116, రెండో బహుమతి బంజార సూపర్ కింగ్స్ జట్టు రూ. 10,116లను దక్కించుకున్నాయి. మొదటి బహుమతి మాజీ సమితి ప్రెసిడెంట్ దివంగత శ్రీరాం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, అదేవిధంగా రెండో బహుమతి గిరిజన నాయకుడు ఆంగోతు భద్రు సహకారంలో అందించారు.

మాజీ వైస్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



కల్వకుర్తిరూరల్: మిషన్ భగీరథ మాజీ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలంలోని తుర్కలపల్లి బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శ్రీనివాసులు కూతురు అనారోగ్యంతో బాధపడుతోందని ఆపరేషన్ కోసం ఆర్థికసాయం చేయాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లయ్య, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేష్, రామకృష్ణ, నాగరాజు, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సీఐ

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఇటీవల సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మొక్కను అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

పెద్దకొత్తపల్లి: మండలంలోని ముష్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామారావు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, భవానీ, శిరీషలు పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి పడి వ్యక్తికి గాయాలు

కోడేరు: మండల కేంద్రానికి చెందిన సొప్పరి కుర్మయ్య తీవ్రగాయాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం చింతచెట్టు నుంచి ప్రమాదవశాత్తు కుర్మయ్య కిందపడ్డాడు. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు.



కొల్లాపూర్‌లో



తెలకపల్లిలో



మన్ననూరులో..

ఆదర్శప్రాయుడు శివాజీ

కొల్లాపూర్: పట్టణంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను సోమవారం భజరంగ్‌దళ్ నాయకులు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భజరంద్‌దళ్ నాయకులు పురేందర్, శ్రీరామ్, రాఘవేంద్ర, గోవర్ధన్, బీజేపీ నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, కేతూరి నారాయణ, సందు రమేష్, కద్దాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ పాఠశాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శివాజీ స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేశ్‌గౌడ్, రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో శివాజీ చిత్రపటానికి బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామం ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు పులిజాల శేఖర్ మాట్లాడుతూ యువత శివాజీ మహరాజ్ వీరత్వాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శేఖర్, బాలకృష్ణ, శ్రీకాంత్, వాల్యానాయక్, శాంతికుమార్, రాజు, మల్లేష్, శివ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర భజరంగ్‌దళ్ మండల నాయకుడు పల్లె శివ ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా వీధులలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పల్లె శివ, అర్జున్ గౌడ్, కలీల్, రాజు, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఊర్కొండపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు



పెంట్లవెల్లిలో..

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని రఘుపతిపేట్ చౌరస్తాలో శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ ఆశయాలను కొనసాగిద్దామని శివాజీ సేవా సమితి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివేకానంద, నరేష్‌గౌడ్, అభిగౌడ్, రవిగౌడ్, సురేష్‌గౌడ్, బాబీదేవ్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..

తెలకపల్లి: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేవీ రమణారెడ్డి, మండల అధ్యక్షుడు గన్నోజు నరేంద్రాచారి, ప్రధానకార్యదర్శి బాబూ సాగర్ ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుండూరు రాము, చిన్నారెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకటేష్, పరుశరాములు, శ్రీను, చందు, రమేష్, బాలస్వామి, రాజు, రవికుమార్, చారీ పాల్గొన్నారు.

ఊర్కొండ: మండలంలోని ఊరుకొండపేటలో శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత, నాయకులు శ్రీనివాస్, శ్రీను, సిద్దు, అజ్జు, ప్రవీణ్‌రెడ్డి, జహీర్, అంజిరెడ్డి, అరవింద్, రాజేందర్, హన్మంతు, మల్లేష్, నరేందర్, శివ, శివాజీ యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేవలు స్ఫూర్తిదాయకం

కల్వకుర్తి టౌన్: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ సేవలు స్ఫూర్తిదాయకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని హరిహర టౌన్ షిప్‌లోని సంత్ సేవాలాల్ 285వ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ ఒక గొప్ప సంఘసంస్కర్త అని, బంజారా సంస్కృతిని, సాంప్రదాయాలను పరిరక్షించటంలో ఆయన పాత్ర మరిచిపోలేమన్నారు. అహింసా మార్గానికి అనుసరించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అనంతరం భోగ్ బండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య యాదవ్, రాములు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

బాధ్యతలు చేపట్టిన అధికారులు



అచ్చంపేట ఆర్డీఓ సుబ్రమణ్యం



అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్

అచ్చంపేట రూరల్: అచ్చంపేట రెవెన్యూ డివిజన్ ఆఫీసర్‌గా సుబ్రమణ్యం సోమవారం బాధ్యతలు చేపట్టారు. గద్వాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ఆయన్ను ఈ నెల 10న అచ్చంపేట ఆర్డీఓగా రెవెన్యూ ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అలాగే అచ్చంపేట డీఎస్పీగా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారిని కలిసి స్వాగతం పలికారు.

డీటీఓగా చిన్నబాలు



ఎంవీఐ చిన్నబాలు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా రవాణాశాఖ అధికారి ఎంవీఐ చిన్నబాలు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన షాద్‌నగర్ రవాణాశాఖ కార్యాలయం నుంచి బదిలీపై నాగర్‌కర్నూల్ జిల్లా రవాణాశాఖ అధికారిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనదారులు మోటారు వాహన చట్టాల నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ప్రైవేటు వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని అన్నారు.

డీఎస్పీగా బుర్రి శ్రీనివాసులు



బుర్రి శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ క్రైం: నాగర్‌కర్నూల్ డీఎస్పీగా బుర్రి శ్రీనివాసులు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఫిర్యాదుదారులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు. డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు



అచ్చంపేట రూరల్: పట్టణంలోని న్యూ ఎక్సీడ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటారు. ఇటీవల శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ టెస్టు నిర్వహించారు. సైన్సు విభాగంలో స్కూల్‌కు చెందిన ఆరో తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయిలో ఆరో ర్యాంకు సాధించాడు. గణితంలో హేతాజ్ఞ, జశ్వంత్ జిల్లా రెండో ర్యాంకు, సహస్ర మూడో స్థానంలో నిలిచారు. సైన్స్‌లో కార్తికేయ జిల్లా రెండో ర్యాంకు పొందారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జయప్రకాష్ నారాయణ, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా విద్యార్థులు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ కపిలవాయి చంద్రమోహన్, ప్రిన్సిపాల్ శ్వేత విద్యార్థులను అభినందించారు.

పాడి ఆవులను రక్షించుకుందాం



వెల్దండ: పాడి ఆవులను రక్షించుకుందామని పశు వైద్య అధికారి శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తిమ్మినోనిపల్లిలో పాడి ఆవులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సమీపిస్తుండడంతో పాడి ఆవులను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఎండతీవ్రతతో పాలదిగుబడి తగ్గుతుందని వివరించారు. అనంతరం క్రాస్‌బీడ్ జెర్సీ ఆవులకు, మూడు నెలలు దాటిన దూడలకు థైలిరియా రోగ నిరోధక టీకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది నరేష్‌రెడ్డి, రియాజ్, నర్సింహ్మా, గోపాలమిత్రలు బాలు, సాయిబాబా, విశాల్ తదితరులు ఉన్నారు.

పోషమ్మ దేవతకు బోనాలు

కొల్లాపూర్: పట్టణంలోని పోషమ్మ దేవతకు రెండో సోమవారం భక్తులు బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. రంగదాసు వీధి, బస్‌డిపో పక్కన, 16 వవార్డులో, ఎస్సీ హాస్టల్ పక్కన, వరిదేల చెరువు కట్ట కింద ఉన్న పోషమ్మ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. రైతు సంఘాల నాయకులు పర్యవేక్షించారు.

బోరు డ్రిల్లింగ్



వెల్దండ: మండలంలోని తిమ్మినోనిపల్లిలో సోమవారం ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యయాదవ్ సహకారంతో పల్లెపకృతి వనంలో బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను రక్షించుకోవడానికి వేసవిలో నీరు అందించడానికి బోరు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రూ.2 లక్షల ఎంపీటీసీ నిధుల నుంచి బోరు డ్రిల్లింగ్ చేస్తునట్లు పేర్కొన్నారు. బోరులో నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామచందర్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొల్లాపూర్: పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన మద్దెల కిష్టమ్మ కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆమె కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. నాయకులు రాందాసు, సందీప్, రాంచంద్రయ్య, వెంకటయ్య, వెంకట్రాములు తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి

కొల్లాపూర్ రూరల్: కళాశాలలో ఉన్న ఇంటర్ విద్యార్థులకు, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, విద్యా అవశ్యకత మరియు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా చదివించి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈస్ట్ జోన్ ఆర్సీఓ విద్యులత ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం పట్టణ సమీపంలోని ఎస్సీ బాలికల గురుకుల కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాలు, మరియు వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారంపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షించారు. విద్యా అభివృద్ధి పై సలహాలు, సూచనలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్‌ను పాలకవర్గం సన్మానించారు. కౌన్సిలర్లు గోపిశెట్టి శివ, మనోహర్‌ప్రసాద్, శ్రీనివాసులు, రమేష్, శివ, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కుత్బొద్దిన్, వెంకటేష్, గోపి పాల్గొన్నారు.

ఎంపిడిఓకు..

పెంట్లవెల్లి: మండల కేంద్రమైన పెంట్లవెల్లికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ ప్రసన్న కుమారికి సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీఏలు రామ్మోహన్, రవి, వెంకటరమణ, రమేష్, మౌలాలీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌ను సన్మానిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

ఎంపీడీఓకు వీడ్కోలు

తాడూరు: మండల పరిషత్ అధికారిగా మూడున్నర ఏళ్లుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న గంగమోహన్‌కు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎండీ సమ్మద్ పాషా, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్‌లు ఎంపీడీఓ దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. రమణ, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఏఓ సాయిరమేష్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం

వంగూరు: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వెలుమలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మంచినీటి బోరును ప్రారంభించారు. తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీఓ విజయభాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిత్‌రావు, పాండురంగారెడ్డి, రమేష్‌గౌడ్, క్యామ మల్లయ్య, జనార్దన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఓటు హక్కుపై అవగాహన



కల్వకుర్తి: యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఇబ్రహీం కోరారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఓటరు నమోదు, ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ ఓటుపైనే ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణీ, బృందం అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యాయులు మల్లేష్, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ మినీ బ్యాంక్ ప్రారంభం



వెల్దండ: మండలంలోని చెదురుపల్లిలో సోమవారం ఎస్‌బీఐ మినీ బ్యాంక్‌ను బ్రాంచ్ మేనేజర్ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం మినీ బ్యాంక్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారి హరీష్‌రెడ్డి, సీఎస్‌పీ మహిపాల్‌నాయక్, నాయకులు అంజయ్య, సాజ్యనాయక్, బాలునాయక్, సాల్యనాయక్, శ్రీనునాయక్, వెంకటేష్, బచ్య, విమల్, అశోక్, తదితరులు ఉన్నారు.

వనం ఝాన్సీకి నివాళి



అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎస్‌పీవీ గుప్తా అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం బీజేపీ జాతీయ నాయకురాలు దివంగత వనం ఝాన్సీ రాణి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిశోర్ వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఝాన్సీరాణి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం నాయకులు గంజి రమేష్, గుర్రం మల్లికార్జున్, కుకుడాల శ్రీనివాసులు, సాక వెంకట్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

వెల్దండ: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెద్దాపూర్, రాఘయపల్లి, చౌదర్‌పల్లి గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను కాపాడాలన్నారు. వేసవి కాలంలో గ్రీన్‌మ్యాట్ ఏర్పాటు చేసి సక్రమంగా నీరు అందించాలన్నారు. అదేవిధంగా పల్లెపకృతి వనాల్లో నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించి రక్షించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో రికార్డులు సక్రమంగా ఉండేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, కార్యదర్శులు ఉన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠతను నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. హోమంలో దంపతులు పాల్గొన్నారు. అంకురార్పణ, పుష్పాలంకరణ, ఆకుపూజ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అన్నదానం చేశారు.

ఆంగ్ల డ్రామా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి ఆంగ్ల డ్రామా పోటీలను సోమవారం నిర్వహించారు. పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన చెన్నారం ఉన్నత పాఠశాల, కేజీబీవీ వనపర్తి టీంలకు జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయ ఫోరం అధ్యక్షుడు కంచర్ల శివప్రసాద్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసింహారెడ్డి, ఉపాధ్యాయులు మధుసూధన్‌రెడ్డి, రమాదేవీ, వరలక్ష్మి, రామకృష్ణ, రవీందర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

అయోధ్యకు బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు



సాక్షి, నెట్‌వర్క్: అయోధ్యలోని బాలరాముడిని దర్శించుకునేందుకు సోమవారం బీజేపీ కార్యకర్తలు, నాయకులు బయలుదేరి వెళ్లారు. పెద్దకొత్తపల్లి, తెలకపల్లి, కల్వకుర్తి, అచ్చంపేట నుంచి తరలివెళ్లారు. హైదరాబాద్‌లో నాగర్‌కర్నూల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు పెద్దకొత్తపల్లి కార్యకర్తలను కలిసి యాత్ర దిగ్విజయంగా ముగించుకొని రావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయా మండల కేంద్రాలోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు దినేష్, ప్రధాన కార్యదర్శి తిరుమల్, జిల్లా ఓబీసీ కార్యదర్శి శేఖర్, సభ్యులు శ్రీకాంత్, శ్రీను, కల్వకుర్తిలో శేఖర్‌రెడ్డి, శ్రీధర్, వివేకానంద, నరేష్‌గౌడ్, ఆంజనేయులు, సురేందర్, దుర్గా ప్రసాద్, రాఘవేందర్‌గౌడ్ అచ్చంపేటలో రేణయ్య, జానకి, వెంకటేష్, ప్రమోద్, మురళి, మహేష్‌చారి, ఖాజా, ఆంజనేయులు, ప్రదీప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఉప్పునుంతల: దుందుబీ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం పోలీసులు మండల కేంద్రం సమీపంలో పట్టుకున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండ ఇసుకను అక్రమంగా అచ్చంపేట తరలిస్తుండగా ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ లెనిన్ తెలిపారు. మండలంలోని రంగంపేటకు చెందిన ప్రదీప్‌సింగ్, అచ్చంపేట మండలం లక్ష్మాపూర్‌కు చెందిన సాలయ్యగౌడ్, లింగాల మండలం అంబటిపల్లికి చెందిన సుధాకర్‌పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని గుండూరు నుంచి సోమవారం ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసిన గ్రామానికి చెందిన గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఉప్పునుంతల: స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆంగ్లం క్రియారూపాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెస్ట్ గోదావరి జిల్లా తనుకుకు చెందిన భక్తురాలు జానకిదేవి రూ.1,01116లు విరాళంగా అందించారు. అలాగే తనుకుకు చెందిన మరో భక్తులు పీఎస్ఆర్‌కే ప్రసాద్‌రాజ్, అరుణకుమారి, రాజేంద్ర, ఉమాదేవి, అర్జున్ రూ. 1,00116లు విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఆలయ ఈఓ శ్రీనివాసరావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిటమిన్ ఏ ద్రావణం పంపిణీ

బిజినేపల్లి: మండంలోని లట్టుపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చిన్నారులకు మిటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డా.ఆలోచన సోమవారం మంగనూర్ ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. కిష్టమ్మ, యాదగిరి, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి చరిత్ర పుస్తకావిష్కరణ

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో అతి పురాతనమైన త్రికూట వేంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్ర పుస్తక ఆవిష్కరణను సోమవారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు తలసాని రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. గ్రామ విశిష్టతను ఆలయ చరిత్రను పరిశోధనాత్మకంగా ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యతను పుస్తకరూపంలో రచించిన రామకృష్ణారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, భీమలింగం గౌడ్, యాదగిరి రెడ్డి, ముత్యాలు, అప్పారావు, జలాల్, రంగయ్య, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లయ్య, గిరిధర్‌రెడ్డి, శ్రీశైలం, శేషిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రామకృష్ణారెడ్డి